క్లుప్తంగా

డిప్యూటీ మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



సర్వజన ఆస్పత్రిలో పేదలకు ఆహారం పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రావణి

విజయనగరం: డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆమె జన్మదిన వేడుకలను దక్కినవీధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం జిల్లా సర్వజన ఆస్పత్రిలో మదర్ థెరీసా విగ్రహం వద్ద పేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలే ప్రాణదాతలు..



రక్తదానం చేస్తున్న దాతలు

విజయనగరం ఫోర్ట్: రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ టీవీ గిరిబాబు అన్నారు. స్థానిక బీసీ కాలనీలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో రక్తకొరతను తీర్చడానికి రక్తదాన శిబిరం నిర్వహించామని చెప్పారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ట్రెనింగ్ సెంటర్ మేనేజర్ మార్టిన్, రెడ్‌క్రాస్ ప్రతినిధి ఎం. రాము, పి. శ్రీధర్, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిగా కొసర



కొసర నారాయణరావు

విజయనగరం: వైఎస్సార్‌సీపీలో చేపట్టిన సంస్థాగత నియామకాల్లో భాగంగా వివిధ రాష్ట్ర కమిటీల్లో జిల్లాకు చెందిన నాయకులకు స్థానం దక్కింది. ఈ మేరకు ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నియామక జాబితాను విడుదల చేసింది. ఈక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా విజయనగరానికి చెందిన కొసర నారాయణరావు నియమితులయ్యారు.


చలివేంద్రం ఏర్పాటు



తాగునీరు అందిస్తున్న ఈఓ శ్రీనివాస్

దెంకాడ: మండలంలోని జొన్నాడ పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి జి. శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. భక్తుల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పైడితల్లికి గాజులతో అలంకరణ



గాజుల అలంకరణలో పైడితల్లి అమ్మవారు

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారిని శుక్రవారం గాజులతో అలంకరించారు. ఆలయ ఈఓ డీవీవీ ప్రసాదరావు ఆధ్వర్యంలో అమ్మవారికి వేకువజాము నుంచే ప్రత్యేక పూజాధికాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి సంబంధించి విరాళాలు అందించే దాతలు ఆలయానికి సంబంధించిన కెనరా బ్యాంక్ అకౌంట్ 35812200022986కు డిపాజిట్ చేసి, ఆ వివరాలు 94910 00710 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

మెరకముడిదాం: మండలంలోని సోమలింగాపురం జంక్షన్ వద్ద బుధరాయవలస ఎస్సై బి. లోకేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణిస్తున్నారు.. వాహనాల్లో ఉన్న సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వాహనాల నంబర్లు, ప్రయాణికుల వివరాలు నమోదు చేసుకుంటున్నారు.

ఆప్యాయంగా పలకరిస్తూ... అభివృద్ధిని వివరిస్తూ..

- నగరంలోని 46వ డివిజన్‌లో కోలగట్ల వీరభద్రస్వామి ఎన్నికల ప్రచారం



కేఎల్ పురంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని 46వ డివిజన్ కేఎల్ పురం ప్రాంతంలో డిప్యూటీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకిస్తూ, వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. అంతకుముందు ఆయన కుమార్తె, అల్లుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమెరికా నుంచి నగరానికి వచ్చిన వారిరువురు కోలగట్ల గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నగరంలో కోలగట్ల వీరభద్రస్వామి చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కోలగట్ల వీరభద్రస్వామిని రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు కోలగట్లకు పూలమాలలు వేస్తూ, హారతులిస్తూ దీవించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషికుమారి, డివిజన్ అధ్యక్షుడు రమణమూర్తి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన నగరానికి కోలగట్ల వీరభద్రస్వామి అభివృద్ధి ప్రదాతగా నిలిచారని కొనియాడారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా తమ డివిజన్ తాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారమని.. ఇది గమనించిన కోలగట్ల వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం చూపారన్నారు. అంతేకాకుండా ఆరోగ్య కేంద్రాలు, రహదారులు, విద్యుత్ దీపాలు, కల్వర్టులు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ వి. విజయలక్ష్మి, జోనల్ ఇన్‌చార్జ్ తమ్ము, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తాళ్లపూడి పండు, సన్యాసిరావు, దాలిబాబు, కొండలరావు, లక్ష్మీనారాయణ, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మోసకారి చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



జొన్నగుడ్డిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: మోసకారి చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గత ఎన్నికల సమయంలోనే మోసపూరిత హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు మళ్లీ మోసకారి హామీలతో వస్తున్నాడని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలోని 27వ డివిజన్ జొన్నగుడ్డిలో.. 12వ డివిజన్ బూడివీధిలో.. 7వ డివిజన్ దాసన్నపేటలో.. 10వ డివిజన్ బొందిలగూడెం జంక్షన్‌లో.. 28వ డివిజన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన ఎన్నికల బహిరంగ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలు, నగరంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా, మడమ తిప్పకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరోసారి తనకు అధికారం ఇచ్చినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వచ్చి బూటకపు హామీలు ఇస్తున్నారని, వారిని ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పార్లమెంట్ సభ్యుడిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యుడిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమాలలో మేయర్ వి. విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మన్యాల కృష్ణ, డివిజన్ ఇన్‌చార్జ్‌లు శెట్టివీర వెంకట రాజేశ్వరరావు, సంగంరెడ్డి బంగారునాయుడు, బొద్దాన అప్పారావు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు దుప్పాడ సునీత, రేగాన రూపాదేవి, పొంతపల్లి మాలతి, నాయన పద్మ, జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మంచి చేశాం.. మద్దతివ్వండి



గొర్లిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, పక్కన ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స
- గ్రామాల్లో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

నెల్లిమర్ల రూరల్: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతివ్వాలని ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని సీతారామునిపేట, జగ్గరాజుపేట, గొర్లిపేట, కొత్తపేట గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఒక వైపు... గతంలో 600కు పైగా హామీలిచ్చి అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు ఒక వైపు ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. ప్రజలు ఆలోచించి మంచి వైపు నిలబడాలని సూచించారు. 2014 ఎన్నికల సమయంలో బాబు రుణమాఫీ చేస్తానని రైతులు, పొదుపు మహిళలకు హామీ ఇచ్చి...తీరా గెలిచాక మోసం చేశాడన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని అధికారంలోకి రావడం, ఆపై ప్రజలను వంచించడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి జనరంజక పాలన అందించారు కాబట్టే ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు ధైర్యంగా వస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, సర్పంచ్ రాంబార్కి రామలక్ష్మి, నడుపూరి గౌరి, అట్టాడ శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు మిరప శాంతికుమారి, నాయకులు పరిసినాయుడు, చనమల్లు తులసి, రామారావు, పిన్నింటి శ్రీను, సత్యనారాయణ, పైడినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

నెల్లిమర్ల: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, సంక్షేమంతో పాటు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మే 13న జరిగే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని 4, 5, 11 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, స్థానిక కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, చిక్కాల సుమతి, తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో నగర పంచాయతీని అన్నివిధాలా అభివృద్ధి చేశామన్నారు. రూ.35 కోట్లతో పట్టణ వాసులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించడానికి రక్షిత మంచినీటి పథకం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ. 1.3 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు కారుకొండ హరీష్, బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన పలువురు మహిళా నాయకులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ గాజులరేగ ప్రాంతానికి చెందిన అలమండ రామలక్ష్మి, టోంపల రాము, పోలిపల్లి కృష్ణమ్మ, జిల్లేడు సూరప్పయ్యమ్మ, సువికి రావయమ్మ, బోనాల బంగారమ్మ, నీలంశెట్టి రామయ్యమ్మ, కోరాడ ఉమ, మువ్వల సీత, ఏడిద అప్పయ్యమ్మలు కోలగట్ల నివాసంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ కోలగట్ల వీరభద్రస్వామి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పార్టీ నాయకులు మన్యాల కృష్ణ, కనుగుల రాజా, సత్యరపు సీతారాం, ఇప్పిలి గోపి, బి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కొండ్రాజుపాలెంలో పోలీస్ కవాతు



కొండ్రాజుపాలెంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

భోగాపురం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతగా జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని సీఐ రవికుమార్ కోరారు. సాయుధ బలగాలతో మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని గుషిణి గ్రామంలో అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు జమ్ము అప్పలనాయుడు, సత్తిబాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గజలక్ష్మికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: దుప్పాడ గంగానగర్‌లోని శ్రీ క్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాలయంలో గజలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస్ రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి స్నపనం, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వస్తువులు సృష్టించిన వారికే హక్కులు...

శృంగవరపుకోట: మనిషి తన తెలివితేటల ద్వారా సృష్టించిన వస్తువులపై అన్ని హక్కు లు దాని సృష్టికర్తకే ఉంటాయని స్థానిక ప్ర భుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కళాశాలలో ప్రపంచ మేథో హ క్కుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేశవరావు మాట్లాడుతూ, మేథోసంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా భావిస్తారన్నారు. కామర్స్ డిపార్ట్‌మెంట్ హె డ్ జి.ఈరన్న మాట్లాడుతూ.. మేథోసంపత్తి అనేది కంటికి కనిపించని ఆస్తి అని తెలిపారు. మనుషులు తన తెలివితేటలతో సృష్టించే ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మకత, డిజైన్లు, వస్తువులు, చిహ్నాలు, పేర్లు వంటివి ఈ కోవలోకే వస్తాయని చెప్పారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

- వైఎస్సార్‌సీపీ నాయకులు



విజయనగరం: 22వ డివిజన్‌లో కోలగట్లకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



దెంకాడ: మహంతిపేటలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ వాసుదేవరావు, ఐటీ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, కనకసింహాచలం, తమ్మునాయుడు, తదితరులు



భోగాపురం: రావాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు, మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, తదితరులు

దెంకాడ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగించారని.. అటువంటి సంక్షేమ పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జోన్–2 జోనల్ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, డెంకాడ పీఏసీఎస్ అధ్యక్షుడు రొంగలి కనకసింహాచలం, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు అన్నారు. మండలంలోని మహంతిపేట, సింగవరం, లెంకపేట, నాతలవలస, తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లకు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన వారికే పథకాలు ఇచ్చేవారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కులమతాలు, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ పథకాలు మంజూరు చేశారని చెప్పారు. పొదుపు సంఘాల మహిళలకు విడతల వారీగా రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అలాగే వైఎస్సార్‌సీపీ హయాంలోనే మహిళలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటర్లందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపిచాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్టా అప్పారావు, బమ్మిడి వెంకటరమణ, బావన గురువులు, లెంక అప్పలనాయుడు, మహంతి ప్రవీణ్, సంచాన కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం ..

భోగాపురం: ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తనయుడు ప్రదీప్‌నాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అధ్వర్యంలో మండలంలోని రావాడ, మెట్టసబ్బన్నపేట, గాబువానిపేట, దనాలపేట, పిట్టపేట గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి పాలన సాగించిన ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా, బడ్డుకొండ అప్పలనాయుడును ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, సర్పంచ్‌లు అప్పురభుక్త పైడినాయుడు, పూడిక నూకరాజు, బైరెడ్డి రమణ, నాయకులు సుందర హరీష్, పట్నా తాతయ్యలు, పిడుగు రాంబాబు, కిలారి వెంకటరమణ, వాసుదేవవర్మ, కొండపు లక్ష్మణ్‌రెడ్డి, కోరాడ అప్పన్న, పోతిరెండి గోపి, దాట్ల శ్రీనురాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి స్పందన

విజయనగరం: నగరంలోని 22వ డివిజన్ దక్కిన వీధిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి స్పందన లభించింది. డివిజన్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేశారన్నారు. వార్డు పర్యటనల పేరిట ప్రతి ప్రాంతంలో తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించారన్నారు. నగర సుందరీకరణలో భాగంగా ప్రధాన జంక్షన్‌లను అభివృద్ధి చేశారని చెప్పారు. అంతకుముందు స్థానిక మహిళలు కోలగట్ల శ్రావణికి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బవిరెడ్డి సతీష్, రామేశ్వరపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి



నామినేషన్లు పరిశీలిస్తున్న ఆర్‌ఓ నూకరాజు

నెల్లిమర్ల: నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 13 మంది అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ఎం. నూకరాజు ఆమోదించారు. ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను వారి అనుమతితో తిరస్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం నామినేషన్లను పరిశీలించారు. మొత్తం 16 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్లు వేయగా.. వారిలో ముగ్గురు అభ్యర్థులు ప్రధాన అభ్యర్థులకు డమ్మీలుగా వేశారు. దీంతో సదరు అభ్యర్థుల అనుమతితోనే వారి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దీంతో 13 మంది అభ్యర్థులు ప్రస్తుతం బరిలో ఉన్నారు. వారికి నామినేషన్ ఆమోద పత్రాలను ఆర్‌ఓ అందజేశారు. ఇదిలా ఉంటే ఈ నెల 27, 29వ తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. 29వ తేదీ 4 గంటలకు అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి, తుది జాబితా ప్రకటించనున్నారు. ఈ మేరకు అభ్యర్థులు సమావేశానికి హాజరు కావాలని రిటర్నింగ్ అధికారి కోరారు. నామినేషన్ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి, వివిధ పార్టీల అభ్యర్థులు సరగడ రమేష్‌కుమార్, ఎరుకొండ తేజారాణి, నడిపేన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.